**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : జనవరి 22, 2017.**

## రైలు ప్రమాద మృతులకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

విజయనగరం జిల్లా కూనేరు వద్ద శనివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదం ద్రిగ్భాంతి కలిగించింది. ఈ ప్రమాదంలో ఇప్పటికే 32 మంది మరణించారు. అనేకమంది క్షతగాత్రులయ్యారు. మరణించిన వారికి సంతాపాన్ని తెలుపుతున్నాము. గాయపడిన వారికి ఉన్నత స్థాయి వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ప్రమాద కారణాలను సమగ్రంగా దర్యాప్తు చేయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. మరణించిన వారి కుటుంబాలకు రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రోజు ఉదయం తిరుపతిలో వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పిందన్న వార్త మరింత ఆందోళన కలిగిస్తున్నది.

పెరుగుతున్న రైల్ ట్రాఫిక్‌కు అనుగుణంగా రైల్వే శాఖలో సిబ్బంది పెంచడానికి బదులు రేషనలైజేషన్ పేరిట సిబ్బందిని కుదిస్తున్నారు. ప్రభుత్వాలు రైల్వేలలో ప్రయివేటీకరణకు మొగ్గుచూపుతుంది. భద్రతా చర్యలకు అవసరమైన నిధులు కేటాయించకపోవడం, కేటాయించిన నిధులు కూడా భద్రతా ప్రమాణాలకోసం ఖర్చు చేయకపోవడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. ప్రమాదం జరిగిన రైల్వే రూట్‌లలో పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా ఆ రైల్వే లైనును సామర్థ్యం పెంచారా? లేదా? సందేహాలున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు భద్రతా చర్యలు చేపడతామని వాగ్ధానాలు చేయడం మినహా ప్రయాణీకుల భద్రతకోసం క్రింది స్థాయిలో అవసరమైన సిబ్బంది, నిధులు కేటాయించడం లేదు. రైలు ప్రయాణీకుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. అందుకు అవసరమైన సిబ్బంది నియామకం, నిధులను కేంద్ర కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి